# రిమ్స్ క్రిటికల్ కేర్ను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణరావు






**బజార్ హత్నూర్, డిసెంబర్ 26(డిడి9వార్త):-** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ సెంటర్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు కలిసి శుక్రవారం రోజు ప్రారంభించారు. రూపాయలు 23.75 కోట్లతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ ప్రారంభంతో చికిత్స కోసం వచ్చే వారికీ ఎంతో సౌకర్యం గా ఉంటుందని మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే క్రిటికల్ కేర్ నిర్మాణం కొరకు రూపాయలు. 17 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. విద్య వైద్యం కోసం కేసీఆర్ పెద్దపీట వేశారని అన్నారు.అదేవిధంగా బోథ్ నియోజకవర్గ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్తూ.. ఇచ్చొడ మండలం పీహెచ్ సెంటర్ను సి ఎచ్ సి గా మార్చాలని కోరారు. బోథ్ ఆసుపత్రిలో చిల్డ్రన్స్%ఁ% గైనకాలజిస్ట్ డాక్టర్లను తక్షణమే నియమించాలని అన్నారు. సిరికొండ మండలం లోని ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయిన డాక్టర్ల నియామకం జరగలేదని తక్షణమే డాక్టర్ల నియామకం చేపట్టాలని అన్నారు. బోథ్ నియోజక వర్గంలోని 10 మండల కేంద్రాల్లో అంబులెన్స్ లను నియామకం చేపట్టాలన్నారు. ఇచ్చొడ మండల కేంద్రంలో దయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ఎంపి జి నగేష్, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య, పలువురు జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధన్ నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులను ఆదుకోవాలి




**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 26(డీడీ9 వార్త) :** ఒకప్పుడు వేలాది మందికి ఉపాధినిస్తూ, అన్నదాతల ఇళ్లల్లో సిరిసంపదలు కురిపించిన ఆసియాలోనే అతిపెద్ద చక్కెర కర్మాగారం (బోధన్ నిజాం షుగర్స్) నేడు పాలకుల నిర్లక్ష్యానికి శిథిలావస్థకు చేరింది. అక్రమ లే–ఆఫ్ ప్రకటించి పదేళ్లు పూర్తయినా, నేటికీ ఈ ఫ్యాక్టరీ గేట్లు తెరుచుకోకపోవడంపై కార్మిక, రైతు లోకం నిప్పులు చెరుగుతోంది. శుక్రవారం ఎడపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. తెలుగుదేశం హయాంలో ప్రారంభమైన ప్రైవేటీకరణ ప్రక్రియ కార్మికుల కొంప ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక తెలంగాణ వస్తే వంద రోజుల్లోనే ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తెస్తామని ప్రగల్భాలు పలికిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, కవితలు.. అధికారంలోకి వచ్చాక 2015 డిసెంబరు 23న అర్ధరాత్రి వేళ దొంగచాటుగా లే–ఆఫ్ ప్రకటించి కార్మికుల కడుపు కొట్టారని మండిపడ్డారు. నాడు అంబేద్కర్ చౌరస్తాలో నిరసనలు మిన్నంటినా పాలకుల మనసు కరగలేదని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాను అనుసరిస్తోందని ఆరోపించారు. చెరుకు పండిస్తేనే ఫ్యాక్టరీ తెరుస్తామంటూ రైతులపైకి నెపాన్ని నెట్టేస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. రైతులకు సాగుపై నమ్మకం కలిగించకుండా, ఫ్యాక్టరీని ప్రారంభించకుండా చేస్తున్న ఈ ప్రకటనలు కేవలం మభ్యపెట్టే చర్యలేనని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బోధన్ దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నడపాలని, పదేళ్లుగా నలిగిపోతున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు శ్రీపతి మల్లేష్, కాశ రవి, ఎల్. గంగాధర్, సిద్ద పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి సర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానించిన 'జయం యూత్' బృందం



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 26(డీడీ9 వార్త) :** ఎడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలకవర్గం ముందుకు సాగుతుందని సర్పంచ్ కందగట్ల రామచందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలో సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులను స్థానిక 'జయం యూత్' ఆధ్వర్యంలో సంగేమ్ శ్రీనివాస్ (సీనయ్య) బ ృందం ఘనంగా సన్మానించింది. సర్పంచ్ మాట్లాడుతూ.. సన్మానాల కంటే ప్రజా సమస్యల పరిష్కారమే తమకు ప్రాధాన్యతని స్పష్టం చేశారు. జయం యూత్ ప్రతినిధులు పలు కీలక సమస్యలను తన ద ృష్టికి తీసుకువచ్చారని, వాటిపై సానుకూలంగా స్పందిస్తున్నట్లు తెలిపారు. మంగల్ పహాడ్ చౌరస్తా వద్ద ఎడపల్లి, కుర్నపల్లి, వడ్డేపల్లి గ్రామాలకు వెళ్లే ఆటోలకు సరైన స్టాండ్ లేకపోవడంతో డ్రైవర్లు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయమై ఇప్పటికే ఎస్సై ముత్యాల రమణతో చర్చించానని, త్వరలోనే ఆటో స్టాండ్లను ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో పిచ్చికుక్కల బెడద అధికంగా ఉన్నందున వాటి నివారణకు పంచాయతీ తరపున చర్యలు చేపడతామని చెప్పారు. ప్రతి మంగళవారం జరిగే వారం సంతలో మౌలిక వసతుల కొరతపై స్పందిస్తూ.. ఎంపీడీవోను సంప్రదించి సంతకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గ్రామ అభివ ృద్ధికి అవసరమైన నిధుల కోసం ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, ఎంపీ ధర్మపురి అరవింద్ల సహకారం కోరుతామని, నిధులు మంజూరైన వెంటనే పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచికూరు గంగాధర్, జయం యూత్ సభ్యులు వినోద్, రాజశేఖర్, రాజేష్, శివ, రంజిత్, విజయ్, ప్రశాంత్ మరియు బీజేపీ నేతలు మల్లెపూల శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి పంచాయతీ కార్మికులకు అండగా ఉంటాం





**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 26(డీడీ9 వార్త) :** గ్రామాల పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులే గ్రామాలకు మూలస్తంభాలని, వారి సంక్షేమానికి తమ పాలకవర్గం కట్టుబడి ఉంటుందని ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఎడపల్లిలో సిఐటియు జిల్లా నాయకులు జంగం గంగాధర్ ఆధ్వర్యంలో సర్పంచ్ రామచందర్, ఉపసర్పంచ్ మచ్చుకూరి గంగాధర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీలో తక్కువ వేతనంతో పనిచేస్తున్న కొంతమంది కార్మికులకు ఊరటనిస్తూ, వారి వేతనాన్ని రూ .500లు పెంచుతూ పాలకవర్గం తీర్మానం చేసిందని వెల్లడించారు. ఈ తీర్మాన ప్రతులను ఇప్పటికే ఎంపీడీవో, డీపీవోలకు నివేదించినట్లు తెలిపారు. వచ్చే నెల నుండి పెంచిన వేతనంతో కూడిన జీతాలు కార్మికులకు అందుతాయని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా తన ద ృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందించి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం బోధన్ మండలం అందాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్ రామచందర్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకురాలు జోగ్గరి పద్మ, కుంట సంతోష్ , కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఎంపీజి నగేష్ను కలిసిన డెడ్రాపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు



**బజార్ హత్నూర్,డిసెంబర్ 26 (డిడి9వార్త):-** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ని శుక్రవారం రోజు బజార్ హత్నూర్ మండలంలోని డెడ్రా గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కుడిమేత విజయ, ఉప సర్పంచ్ కే. సరస్వతిలు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.అనంతరం ఎంపీ సర్పంచ్, ఉప సర్పంచ్ లకి అభినందనలు చెప్పి శాలువలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, గ్రామ పటేల్ కుడిమేత లింగు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పర్ధాన్ సమాజ కులస్తుల ఎన్నికలు

**బజార్ హత్నూర్, డిసెంబర్ 26(డిడి9వార్త):-** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడిఏ కేంద్రం ఉన్న మండలకేంద్రంలోని హీరాసుక్క స్మారకభవనంలో ఈ నెల 28వతేదీఆదివారంరోజుఉదయం 11గంటలకు పర్ధాన్సమాజంసమావేశం ఉంటుందని ఆ సమాజ రాష్ట్ర ఉపాధ్యక్షులుఉయిక సుదర్శన్ శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం అనంతరం రాష్ట్ర స్థాయి ఎన్నికలు ఉంటాయన్నారు. కనుక పర్ధాన్సమాజపెద్దలుపటేల్లు,ఉద్యోగాలుచేయువారు, ఉపాధ్యాయ వర్గం, పురుషులు,మహిళలు,యువకులు, కార్మికులు,కర్శకులుతదితరులు అందరు సకాలంలో హాజరు కావాలనిఆయన కోరారు. హీరాసుక్క భవనం ఉట్నూర్ లోని ఎక్స్ రోడ్డులోఉంటుందని తెలిపారు.

## అందరూ ఏకమై ఉపాధి హక్కులను కాపాడుకోవాలి : రైతు సంఘాల పిలుపు




**నిజామాబాద్, డిసెంబర్ 26(డీడీ9 వార్త) :** గ్రామీణ పేదలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం కక్షగట్టిందని సంయుక్త కిసాన్ మోర్చా నేతలు ధ్వజమెత్తారు. పథకం పేరును 'రాంజీ'గా మారుస్తూ పార్లమెంట్లో సభ్యులకు కూడా తెలియకుండా రహస్యంగా బిల్లు పాస్ చేయడంపై వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల కూలీలు తీవ్రంగా నష్టపోతారని ఆరోపిస్తూ శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు బొంబాయి గంగారాం మాట్లాడుతూ.. కేంద్ర సర్కార్ పేదల పాలిట శాపంగా మారిందన్నారు. గాంధీ పేరును తొలగించి, కొత్త పేరును తేవడం వెనుక పథకాన్ని నీరుగార్చే కుట్ర దాగి ఉందని విమర్శించారు. కనీసం ఎంపీలకూ సమాచారం ఇవ్వకుండా బిల్లులు పాస్ చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని మండిపడ్డారు. ఈ మార్పుల వల్ల క్షేత్రస్థాయిలో కూలీలకు రావాల్సిన హక్కులు, నిధులు ఆగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తన మొండి వైఖరిని వీడాలని, వారం రోజుల్లోగా ఉపాధి హామీని పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని వర్గాల కార్మికులు, రైతులు ఏకమై కేంద్రానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## బోధన్ డివిజన్ లో రెచ్చిపోతున్న ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 26(డీడీ9 వార్త) : :** బోధన్ డివిజన్ పరిధిలో ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. అక్రమ ఇసుక రవాణా చేస్తూ అతివేగంతో దూసుకెళ్తున్న ట్రాక్టర్లు, ఆటోలు సామాన్య జనాన్ని బలితీసుకుంటున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న ఈ దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏసీపీ శ్రీనివాస్కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి గోపికిషన్ మాట్లాడుతూ.. పట్టణ సమీపంలోని కల్దుర్కి, సిద్ధాపూర్, ఖండ్గావ్, హున్సా, మందర్న గ్రామాలనుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని మండిపడ్డారు. నంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లను మైనర్ డ్రైవర్లతో నడిపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. వారం రోజుల్లోనే సాలూర, కల్దుర్కి మార్గాల్లో ఇద్దరు నిండు ప్రాణాలు బలికావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలు సమన్వయంతో పనిచేసి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్, సీపీలను కలిసి ఆందోళన ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిపాక బాలరాజు, మాసిని వినోద్, మీర్జాపురం అరవింద్, రాజులదేవి పవన్ కుమార్, హన్మండ్లు చారి, కందికట్ల వాసు, పెరక వెంకటేష్, గుంత గంగాధర్, గాదె సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బీ ఉద్యోగాల పేరుతో మోసం : మహిళపై కేసు నమోదు

**నిజామాబాద్, డిసెంబర్ 26(డీడీ9 వార్త) :** ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న నిరుద్యోగుల ఆశను ఆసరాగా చేసుకున్న ఓ మహిళ.. లక్షలాది రూపాయలు వసూలు చేసి బురిడీ కొట్టించింది. ఆర్ అండ్ బీ శాఖలో అధికారిణిగా చెప్పుకుంటూ నిరుద్యోగుల వద్ద నుంచి దాదాపు 11 లక్షల రూపాయలు వసూలు చేసిన ఘటన నిజామాబాద్ నగరంలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన రామావత్ రాజు అనే డిగ్రీ పట్టభద్రుడు ఉద్యోగం కోసం ప్రయత్నిస్తుండగా, మిత్రుడు శ్రీనివాస్ ద్వారా గొబ్బి స్వరూప అనే మహిళ పరిచయమైంది. తాను ఆర్ అండ్ బీ డిపార్ట్‌మెంట్‌లో పీఏఓగా పని చేస్తున్నానని నమ్మబలికిన స్వరూప, అదే శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించింది. దీంతో బాధితుడు రాజు ఆమెకు రూ. 4 లక్షలు అందజేశాడు. అదేవిధంగా మిత్రుడు శ్రీనివాస్ వద్ద నుంచి కూడా మరో రూ. 7 లక్షలు వసూలు చేసింది. ఏడాది కాలంగా ఉద్యోగం ఇప్పిస్తానని కాలయాపన చేస్తూ మభ్యపెడుతూ వచ్చింది. చివరికి తమ డబ్బు తిరిగి ఇవ్వాలని బాధితులు నిలదీయగా, డబ్బు ఇచ్చేది లేదని, ఏం చేసుకుంటారో చేసుకోండని ఎదురు బెదిరింపులకు దిగింది. తాము మోసపోయామని గ్రహించిన బాధితులు నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## . కిసాన్ నగర్‌లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం



**నిజామాబాద్, డిసెంబర్ 26( డీడీ 9 వార్త) :** బాల్కొండ మండల పరిధిలోని కిసాన్ నగర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కిసాన్ నగర్ నూతన సర్పంచ్ రాం రాజ్ గౌడ్, ఉప సర్పంచ్ స్వామినాథ్, నల్లూర్ సర్పంచ్ గంగాధర్‌లను క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని గీత వృద్ధాశ్రమానికి 25 కేజీల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ రాజన్న, జోనల్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ చాకు లింగం, ప్రెసిడెంట్ దినేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలను వెంటనే సీజ్ చేయాలి



**నిజామాబాద్, డిసెంబర్ 26( డీడీ 9 వార్త) :** ఆర్మూర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యాసంస్థను నడుపుతోందని, వెంటనే ఆ పాఠశాలను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన నిరసనలో నాయకులు నరేందర్, నాగరాజు, శ్రీధర్, అఖిల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సెలవు దినమైన బాక్స్ డే రోజున కూడా తరగతులు నిర్వహించడం వారి బరితెగింపునకు నిదర్శనమన్నారు. పాఠశాలకు కనీసం ఆటస్థలం (గ్రౌండ్) కూడా లేదని, పక్కనే ఉన్న సెకండ్ బ్లాక్‌కు ఎటువంటి అనుమతులు లేకపోయినా అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఈ అక్రమాలపై ఎన్నిసార్లు ఎంఈఓకు ఫిర్యాదు చేసినా, వినతి పత్రాలు ఇచ్చినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. విద్యాశాఖ అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

## కిసాన్ నగర్ అభివృద్ధికి ఎంపీ నిధులు

**నిజామాబాద్, డిసెంబర్ 26( డీడీ 9 వార్త) :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో కిసాన్ నగర్ గ్రామ అభివృద్ధికి రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి ఎంపీ ల్యాండ్స్ (2025-26) నుండి నిధులు మంజూరు చేసినట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన గ్రామంలో నిధుల మంజూరు పత్రాలను వెల్లడించారు. గ్రామంలోని ముస్లిం సోదరుల సౌకర్యార్థం ఈద్గా వద్ద ప్రహరీ గోడ నిర్మాణం కోసం 4 లక్షల రూపాయలు, నీటి వసతి కోసం బోర్ ఏర్పాటుకు 1.25 లక్షల రూపాయలు కలిపి మొత్తం 5.25 లక్షల రూపాయలు కేటాయించినట్లు ప్రవీణ్ రెడ్డి వివరించారు. గ్రామంపై ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి, ఎంపీ సురేష్ రెడ్డికి గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని కొనసాగిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**- బీసీ జేఏసీ రాష్ట్ర సమావేశంలో నరాల సుధాకర్ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర**

**- జనరల్ స్థానాల్లోనూ బీసీల జైత్రయాత్ర.. 51 శాతం సీట్లు కైవసం**

**నిజామాబాద్, డిసెంబర్ 26(డీడీ9 వార్త) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికల నగారా మోగించాలని బీసీ జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని బీసీ జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కీలక సమావేశంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీల రిజర్వేషన్ల సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. బీసీల హక్కుల కోసం 'అష్టాంగ ఆందోళన' పేరుతో ఇప్పటికే గల్లీ నుంచి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు చేశామని జాజుల శ్రీనివాస్ గౌడ్ గుర్తు చేశారు. కోర్టుల జోక్యంతో పంచాయతీ ఎన్నికలు ముగిసినా, బీసీల ఐక్యత ఫలితంగా జనరల్ స్థానాల్లోనూ అత్యధికంగా 51 శాతం మంది బీసీలు విజయం సాధించడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. రాబోవు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను అధికారికంగా అమలు చేసిన తర్వాతే నోటిఫికేషన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ డిమాండ్‌పై అన్ని రాజకీయ పార్టీలతో త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని నేతలు తెలిపారు. బీసీల చైతన్యాన్ని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-చైర్మన్ గుజ్జ కృష?, తదితరులు పాల్గొన్నారు.



## పేదల పాలిట సంజీవని సీఎంఆర్ఎఫ్

**నిజామాబాద్, డిసెంబర్ 26(డీడీ9 వార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ప్రాణదాతగా మారుతోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొంది, ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ఈ నిధి కొండంత అండగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని మెండోరా గ్రామంలో చెక్కులు మంజూరైన లబ్ధిదారులకు గ్రామ ఉపసర్పంచ్ కుంట రమేష్, కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ వైద్యం భారం కాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు భరోసా ఇస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన బాణావత్ సరిత, గూగులోత్ జానకి, చింతకుంట లక్ష్మి, కొట్టూరు సూర్తీలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, నాయకులు పల్లె శేఖర్, వార్డు సభ్యులు షఫీ, సంతోష్, డాక్టర్ భూమేష్, బాలరాజు, ఎల్లయ్య, నారాయణ, బాబురావ్, చాకలి గంగాధర్, పల్లికొండ నరేందర్, ఎర్రన్న, రాజన్న, దార్సింగ్ సత్యం, కంటమ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అమృతాదిత్య చిట్‌ఫండ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 26(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కార్యాలయం గల 'అమృతాదిత్య చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ రూపొందించిన నూతన సంవత్సర-2026 క్యాలెండర్, డైరీని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం నిజామాబాద్‌లోని తన స్వగృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమృతాదిత్య చిట్‌ఫండ్ సంస్థ తన కార్యకలాపాలను మరింత విస్తరించి, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. సంస్థ చైర్మన్ కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, వైస్ ఛైర్మన్ మఠం నరేషప్ప, డైరెక్టర్ శంకర్ గౌడ్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి సంస్థ పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నవీపేట్ మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

